## సీఎం కేసీఆర్ పాలనే రాష్ట్రానికి రక్ష



వినాయకనగర్‌లో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్‌ను సన్మానిస్తున్న కార్యకర్తలు

నేరేడ్‌మెట్, అక్టోబర్ 15 : ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. ఆదివారం నేరేడ్‌మెట్ డివిజన్ శ్రీకాలనీలోని పార్టీ కార్యాలయంలో మల్కాజిగిరి బీఆర్‌ఎస్‌పార్టీ సీనియర్ నాయకుడు బద్దం పరశురాంరెడ్డి ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తిగౌడ్, రంపె చంద్రమౌళి, ఎంఆర్ శ్రీనివాస్ యాదవ్, గుంటి రాంచందర్, ఫరీద్, కరీం, ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ గుప్త, ఉమేష్ కుమార్, పేపర్ శ్రీనివాస్, గోపాల్, శ్రీదేవి, అరుంధతి, సత్యలక్ష్మి, అరుణ, పాషా, అజయ్, బాపు, సుధాకర్‌చారి, ధర్మేశ్ యాదవ్, మల్లేశ్ చారి, వెంకటేష్‌చారి, రఫీక్, ఖాదర్, వెంకటేశ్, జోసెఫ్, సాయికుమార్, దుర్గాసాయి, జేడీ సాయి పాల్గొన్నారు.

# మరో లక్ష డబుల్ ఇండ్లు

- బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో పేదలకు మరో వరం
- పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం

సిటీబ్యూరో, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ): గ్రేటర్ హైదరాబాద్‌లో నిరుపేదలు ఆత్మగౌరవంగా నివసించేలా మొదటి విడతలో లక్ష ఇళ్ల నిర్మాణం చేపట్టిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెండో విడతగా మరో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్ల పథకం చేపడతామని బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఆదివారం ప్రకటించారు. ఇప్పటికే జీహెచ్‌ఎంసీ పరిధిలో 57 ప్రాంతాల్లో 14,673 ఇండ్ల నిర్మాణం, ఓఆర్‌ఆర్-జీహెచ్‌ఎంసీ మధ్యలో 32 ప్రాంతాల్లో 49,991 ఇండ్లు, ఓఆర్‌ఆర్ అవతల 22 ప్రాంతాల్లో 35,336 ఇండ్లు కలిపి 111 ప్రాంతాల్లో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించారు. అత్యాధునిక సౌకర్యాలతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆత్మగౌరవంతో పేదలు బతికేలా కార్పొరేట్ స్థాయి ఇంటిని ఉచితంగా అందిస్తున్నారు. ఇందులో భాగంగానే 29 బస్తీలలో పేదల పాత గృహాలను తొలగించి కొత్త గృహాలను నిర్మించగా..5,660 గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇక మిగిలిన వారిని దృష్టిలో ఉంచుకుని జీహెచ్‌ఎంసీ, ఓఆర్‌ఆర్ అవతల నిర్మించిన డబుల్ బెడ్‌రూం నిర్మాణ ప్రాజెక్టులలో అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఇప్పటి వరకు 69వేల మందికి రెండు పడకల ఇండ్లను పంపిణీ చేయగా...ఎన్నికల కోడ్ సందర్భంగా మిగిలిన 31వేల పంపిణీ కార్యక్రమం నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నదని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకం కొనసాగుతుందని, అదనంగా మరో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లను పంపిణీ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. గ్రేటర్‌లో ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని, వాటిలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టి అందిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలోనే డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ దశల వారీగా ఉంటుందని, అర్హులైన వారందరికీ ఇండ్లను అందజేస్తామని ప్రభుత్వం ఇప్పటికే హామీ ఇచ్చింది. డబుల్ బెడ్ రూం ఇండ్లు దక్కించుకున్న లబ్ధిదారులంతా ప్రభుత్వాన్ని ఆశీర్వదించడంతో పాటు సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు.

# సాహిత్యంతో సమాజం ప్రభావితం



శాంతా-వసంత ట్రస్టు సాహితీ పురస్కారాలతో సాహితీవేత్తలను సత్కరించిన మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎల్.వి సుబ్రహ్మణ్యం, జె.చెన్నయ్య, వరప్రసాద్‌రెడ్డి తదితరులు

తెలుగు యూనివర్సిటీ, అక్టోబర్ 15 : సాహిత్యం సమాజాన్ని ప్రభావితం చేసే గొప్ప ప్రక్రియ అని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలోని ఆడిటోరియంలో శాంతా వసంతా ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం పలువురికి సాహితీసేవా రత్న పురస్కారాలను ప్రదానం చేశారు. మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్నమయ్య సాహితీ పరిశోధకుడు ఆచార్య వేటూరి ఆనందమూర్తికి డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి ఉత్తమ సాహితీవేత్త పురస్కారం, భాషా పండితుడు డాక్టర్ తాడేపల్లి పంతంజలి, రచయిత్రి డాక్టర్ సి. మృణాళికి వెంకటరమణారెడ్డి సాహితీ సేవారత్న పురస్కారాలను ప్రదానం చేసి సత్కరించారు.

తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం, శాంతావసంత ట్రస్టు వ్యవస్థాపకులు, పద్మభూషణ్ డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి, సాహితీవేత్త జి.బి శంకరరావు పాల్గొన్నారు. ప్రముఖ రచయిత రేవూరి అనంత పద్మనాభరావు రచించిన అన్నమయ్య పద శృంగారం గ్రంథాన్ని వక్తలు ఆవిష్కరించారు.

# పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య**



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య తదితరులు

కాచిగూడ,అక్టోబర్ 15 : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడ మున్నూరు కాపు సంఘంలో తెలంగాణలోని 63 కుల సంఘాలు, 36 బీసీ అసోసియేషన్ సంఘాలు, 28 బీసీ ఎంప్లాయిస్ సంఘాలు, తదితర సంఘాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు వచ్చే ఎన్నికల్లో 50 శాతం టికెట్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ దేవయ్య, మహేందర్‌కుమార్, జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, నీలం వెంకటేశ్, లాల్‌కృష్ణ, కోల జనార్దన్, అంజీ, అనంతయ్య, సుధాకర్, రామకృష్ణ, రాజ్‌కుమార్, నందగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అబ్దుల్ కలాంకు నివాళి



డీఆర్‌డీవో ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (ఆర్ అండ్ డీ) హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్‌సీఐ రెసిరెన్షియల్‌లోని విజ్ఞాన భూమిలో భారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 92వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న డీఆర్‌డీవో ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్ చీఫ్ ఇంజినీర్ డాక్టర్ షేక్ గౌస్ మొహిద్దీన్, అధికారులు, సిబ్బంది - *సైదాబాద్, అక్టోబర్ 15*


**HDFC బ్యాంక్ లిమిటెడ్**

D.No. 1-10-60/3, 3వ అంతస్తు, లీగల్ డిపార్ట్‌మెంట్, సూర్యోదయ కాంప్లెక్స్, షాపర్స్ స్టాప్ ఎదురుగా, బేగంపేట్, హైదరాబాద్ - 500 016. మొబైల్: +91-9010878625.

**లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూలు 8(1)తో చదవబడే అనుబంధం IV ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ HDFC బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన వినియోగదారులను కోరుతూ డిమాండ్ నోటీసులను జారీ చేశారు. **వివరాలు దిగువ ఇవ్వబడినవి:**

| వినియోగదారు పేరు | 13(2) నోటీసు తేది | నోటీసు మొత్తం |
|---|---|---|
| 1) **M M మోటార్స్**, ప్రాతినిధ్యం వహించు దాని ప్రొప్రయిటర్: హరీష్ యాదగిరి కాశాల. | 22/07/2023 | **రూ. 56,66,048/-** (యాభై ఆరు లక్షల అరవై ఆరు వేల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే). |

**స్థిరాస్తుల వివరణ:** తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి సర్కిల్, బ్లాక్ నెం. 9, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో ప్రేమ్ విజయ్ నగర్ కాలనీ వద్దగల సర్వే నెం. 730/1 పరిధిలో దానిలో ఏర్పాటు చేయబడిన పార్కింగ్ ఏరియాలో కేటాయించబడిన కార్ పార్కింగ్ స్థలం 200 చ.అడుగులతోసహా 1318.04 చ.గజాలు లేదా 1101.88 చ.మీటర్ల విస్తీర్ణపు దాని భూమి మొత్తంలో 52.20 చ.గజాలు లేదా 43.63 చ.మీటర్ల అవిభాజ్య వాటాతో ప్లాట్ నెం. 1పై ''CMR రెసిడెన్సీ'' నివాస-సహిత-వాణిజ్య సముదాయం యొక్క సూపర్ బిల్టప్ ఏరియా (గ్రౌండ్ ఫ్లోర్‌లో) 1518 చ.అడుగులుగల మున్సిపల్ నెం. 9-146/G-103 కలిగిన కమర్షియల్ యూనిట్ యావత్తూ యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ విధానంలో తనఖా. **సరిహద్దులు:** తూర్పు: త్రోవ, పడమర: మెయిన్ రోడ్ నుండి అప్రోచ్ త్రోవ, ఉత్తరం: శ్రీ నంద మల్హోత్రా కమర్షియల్ యూనిట్, దక్షిణం: కాంప్లెక్స్ ఖాళీ స్థలం.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ పైన వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **10 అక్టోబర్, 2023**న లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

**తేది: 10-10-2023** — **అధీకృత అధికారి,**
**ప్రదేశం: హైదరాబాద్** — **HDFC బ్యాంక్ లిమిటెడ్.**



మన రాష్ట్రం మన పత్రిక

**నమస్తే తెలంగాణ**

**Telangana Today**

FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు

ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

| | | | |
|---|---|---|---|
| అబిడ్స్ | : 9182777710 | ఉప్పల్ | : 9182777697 |
| అమీర్‌పేట్ | : 9182777684 | సికింద్రాబాద్ | : 9182777694 |
| దిల్‌సుఖ్‌నగర్ | : 9182777709 | కంటోన్మెంట్ | : 9182777695 |
| చార్మినార్ | : 9182777275 | కుత్బుల్లాపూర్ | : 9182777682 |
| రాజేంద్రనగర్ | : 9182777210 | కూకట్‌పల్లి | : 9182777681 |
| ఎల్.బి.నగర్ | : 9182777707 | శేరిలింగంపల్లి | : 9182777746 |
| మలక్‌పేట్ | : 9182777693 | తార్నాక | : 9182777697 |
| మహేశ్వరం | : 9182777703 | మల్కాజిగిరి | : 9182777702 |

బంజారాహిల్స్: 8096677689, 9848077857



**పంజాబ్ నేషనల్ బ్యాంక్** (पंजाब नैशनल बैंक)

pnb — Together for the better

(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ SASTRA- సికింద్రాబాద్, 103, డోర్ నం. 8-2-248/A, మహర్షి హౌస్, రోడ్ నం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. ఫోన్ నం. 040-23147032, ఇ-మెయిల్: cs8313@pnb.co.in

**స్వాధీనతా ప్రకటన [రూల్ 8(1)క్రింద ]**
**(చరాస్తుల కోసం)**

దిగువ సంతకందారు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం 02-05-2021 **నాటికి రూ. 50,20,019/- (యాభై లక్షల ఇరవై వేల పందొమ్మిది రూపాయలు మాత్రమే)** ప్లస్ దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వి తిరిగి చెల్లించాల్సిందిగా మా B/o హబ్సిగూడ (393500) వద్ద రుణ సదుపాయాలు వినియోగించుకున్న రుణగ్రహీత & తాకట్టుదారు: M/s క్రిస్టల్ పాలిమర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఖాతా నం. 3935008700000663ను కోరుతూ 31-05-2021 **తేదీగల డిమాండ్ నోటీస్** జారీ చెయ్యడం జరిగింది.
రుణగ్రహీత మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత, సదరు రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు **11 అక్టోబర్ 2023**న దిగువ వివరించబడిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీత/ హామీదారులు/తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తులతో నిర్వహించు ఏవేని లావాదేవీలు డిమాండ్ నోటీసు కాలంలో లేదా కాలం తరువాత ఇప్పటికే చెల్లించిన మొత్తాలను తగ్గించి **02-05-2021 నాటికి రూ. 50,20,019/- (యాభై లక్షల ఇరవై వేల పందొమ్మిది రూపాయలు మాత్రమే)** ప్లస్ తదుపరి వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వాటి కొరకు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క చార్జ్‌కు లోబడి జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత/ హామీదారులు/తాకట్టుదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**చరాస్తుల వివరణ:**
హైదరాబాద్-500051, IDA చర్లపల్లి ఫేజ్-II, 194/2 వద్దగల దిగువ చర ఐటమ్‌లు: 1) ఎక్స్‌ట్రూడర్-300kg/hr, 2) డైహెడ్-ట్విన్ స్క్రూ, 3) కూలింగ్ ట్యాంక్, 4) టేక్ ఆఫ్ యూనిట్, 5) కట్టర్ యూనిట్, 6) టిల్టింగ్ యూనిట్, 7) మిక్సర్, 8) స్టాకింగ్ యూనిట్, 9) పిన్స్/కప్స్-110mm, 140mm, 160mm, 180mm మరియు 250mm.

**తేది: 11-10-2023** — సం/- **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,**
**ప్రదేశం: హైదరాబాద్** — **పంజాబ్ నేషనల్ బ్యాంక్**



**sf | సుందరం హోమ్**

**నమోదిత కార్యాలయం:** నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600 002.
**కార్పొరేట్ కార్యాలయం:** సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600 014.
**శాఖ కార్యాలయం:** నెం. 6-945, 1వ అంతస్తు, లక్ష్మీ తులసీ రెసిడెన్సీ, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500 072, ఫోన్: 040-2316 2224 / 2316 3334.

**స్వాధీనతా ప్రకటన**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) మరియు అనుబంధం IVతో చదువబడే సెక్షన్ 13(4) క్రింద జారీ చేయబడినది**

**సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **రుణగ్రహీత: శ్రీ సురేష్ చౌదరి వెలగ, సహ-రుణగ్రహీత: శ్రీమతి కృష్ణ కుమారి వెలగ**కి సెక్షన్ 13(2) క్రింద **31-05-2016** తేదీగల డిమాండ్ నోటీసును జారీచేసి 20-09-2016న సదరు నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా **లోన్ అకౌంట్ నెంబర్: 65500239** క్రింద చెల్లించాల్సిన మరియు నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 18,48,194/- (పద్దెనిమిది లక్షల నలభై ఎనిమిది వేల నూట తొంభై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు 31-05-2016 నుండి సాలీనా 24% వంతున వడ్డీ + భవిష్యత్ వడ్డీ + చట్టబద్ధ వ్యయాలు + న్యాయపర ఖర్చులు + అనుషంగిక చార్జీలు కలిపి సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా కోరుతున్నారు.
రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పైన తెలిపిన ప్రకారం మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి అధీకృత అధికారి దిగువ వివరించబడిన ఆస్తిని **10-10-2023**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత, సహ-రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతకు తెలియజేయడమైనది.
సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **10-10-2023** నాటికి **రూ. 12,72,964/- (పన్నెండు లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు సాలీనా 24% వంతున దానిపై వడ్డీ + చట్టబద్ధ వ్యయాలు + న్యాయపర ఖర్చులు + అనుషంగిక చార్జీలు కలిపి సదరు మొత్తం కొరకు **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత, సహ-రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
**ఆస్తి షెడ్యూల్:** ఆం.ప్ర., రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, GHMC కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో, కుత్బుల్లాపూర్ గ్రామం, చింతల్, సర్వే నెం. 145 (P) & 146లో ఖాళీ ప్లాట్ నెం. 25/MIG-II (కొత్త నెం. 14/MIG-II), ఖాళీ ప్లాట్ నెం. 44/MIG-II (కొత్త నెం. 10/MIG-II), ప్లాట్ నెం. 43/MIG-II (కొత్త నెం. 11/MIG-II), ఖాళీ ప్లాట్ నెం. 24/MIG-II (కొత్త నెం. 15/MIG-II) వద్దగల శ్రీహర్ష మెడోస్, 2వ అంతస్తు, ఫ్లాట్ నెం. 204 (బిల్టప్ ఏరియా 1525 చదరపు అడుగులు), మొత్తం 1066.64 చదరపు గజాల విస్తీర్ణంగల ఆస్తిలో 49 చదరపు గజాల అవిభాజ్య వాటా విస్తీర్ణంగల ఆస్తి మొత్తం. **సరిహద్దులు:** ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం. 26/MIG-II (కొత్త నెం. 13/MIG-II) మరియు ప్లాట్ నెం. 42/MIG-II (కొత్త నెం. 12/MIG-II), తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నెం. 205, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ. ఇది టైటిల్ డీడ్ నెం. 3552/2012లో మరింత పూర్తిగా మరియు ప్రత్యేకంగా వివరించబడింది.

**సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున,**
**తేది: 10-10-2023** — **అధీకృత అధికారి.**